తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, అక్టోబర్ 12, 2025 | సంపుటి-1 సంచిక-300 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily



# ప్రక్షాళన దిశగా కాంగ్రెస్

## నూతన డీసీసీల ఎంపికపై అధిష్టానం కసరత్తు

- జిల్లాలో ఏఐసీసీ నేతల పరిశీలకుల పర్యటన
- నియోజకవర్గాల్లో పర్యటించి అభిప్రాయ సేకరణ చేస్తున్న అబ్జర్వర్లు
- నివేదిక ఆధారంగానే డీసీసీ అధ్యక్షులు ఎంపిక

వివరాలు 4లో

క్షేత్రస్థాయిలో బలోపేతంపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. పార్టీని విజయతీరాల వైపు నడిపించే సత్తా ఉన్న నేతలకే పగ్గాలు అప్పగించాలని అధిష్ఠానం యోచిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)కి అధ్యక్షుడిని నియమించే ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయి నుంచి పార్టీని ప్రక్షాళన చేసి పార్టీ కమిటీలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అదిష్టానం సన్నద్ధమైంది. డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయి ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలు సేకరించి నివేదిక ఇచ్చేందుకు ఏఐసిసి 22మందిని అబ్జర్వర్ లను నియమించింది. పరిశీలకులు జిల్లాలో పర్యటనలు చేస్తున్నారు. వారం రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లా స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకోనున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షుల ఎంపికకు సంబందించిన సమగ్ర నివేదికను రూపొందించి అదిష్టానానికి నివేదికను సమర్పించనున్నారు. దాని ఆధారంగా డీసీసీ అధ్యక్షులను అధిష్టానం నియమించనుంది.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



# పనులు త్వరగా పూర్తి చేయాలి



- సదాశివపేటలో కందకం రోడ్డుకు రూ.20 కోట్లు నేనే తెచ్చా..
- మళ్లీ నేనే పూర్తి చేయాల్సి వస్తోంది..
- ఆర్అండ్‌బీ మున్సిపల్ అధికారులతో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల, జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

2

వీళ్లు మామూలు ముదుర్లు కాదు

# పని చేసే సంస్థకే కన్నం!

- ఐటీసీ గోదాంలో రూ. 33 లక్షల సిగరెట్ల దొంగతనం
- ఇద్దరి నిందితుల అరెస్టు, రిమాండ్
- పోలీసులను అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

3



# ఎక్సైజ్ అధికారులపై తాండవాసులు దాడి

- సంగారెడ్డి జిల్లాలో టాస్క్ ఫోర్స్ పోలీసులపై తిరగబడిన తాండవాసులు
- గంజాయి సాగు సమాచారం తెలిసి తనిఖీలకు వెళ్లిన టాస్క్ ఫోర్సు పోలీసులు
- చల్లగిద్ద తండాలో పోలీసులపై దాడులు
- రూ.6 లక్షల గంజాయి మొక్కలను పట్టివేత
- ఇద్దరి రైతులను అదుపులో తీసుకున్న ఎక్సైంజ్ అధికారులు

2





# మహిళ ప్రాణాలను కాపాడిన హోంగార్డు!

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ

- డయల్ 100కు సమాచారం
- తక్షణమే స్పందించిన సిబ్బంది
- కొన ఊపిరితో ఉన్న మహిళకు ప్రాణం పోసిన వరప్రసాద్
- ఆసుపత్రికి తరలించి వైద్యం
- మెదక్ జిల్లా లింగ్సాన్‌పల్లిలో ఘటన
- హోంగార్డు పనితీరుపై జిల్లా ఎస్పీ ప్రశంస

3

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడమే కాకుండా ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ కల్పించే వృత్తి పోలీసు వృత్తి..అలాంటి వృత్తిలో పనిచేసే వ్యక్తులు అనుక్షణం విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటారు. ప్రజల నుండి ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి వారికి న్యాయం చేయడంలో కొందరు ఉద్యోగులు ముందున్నారు. ఆ కోవలోకే హోంగార్డు వరప్రసాద్(లడ్డు) పనితీరు నిదర్శనంగా నిలిచింది. కొన ఊపరితో కొట్టుమిట్టాడుతున్న మహిళ ప్రాణాలు కాపాడడమే కాకుండా ఆ కుటుంబానికి తల్లిలేని లోటును పూడ్చారు. వరప్రసాద్ చొరవ, సాహసాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సత్కరించడమే కాకుండా ప్రశంసలు తెలిపారు.

హవేళీఘణపూర్, (సిరిన్యూస్)

# పనులు త్వరగా పూర్తి చేయాలి



- సదాశివపేటలో కందకం రోడ్డుకు రూ.20 కోట్లు నేనే తెచ్చా..
- మళ్లీ నేనే పూర్తి చేయాల్సి వస్తోంది..
- ఆర్అండ్‌బీ మున్సిపల్ అధికారులతో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల, జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్ పై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల, జగ్గారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్డుకు 20 కోట్లు 2014లో నేనే తెచ్చిన, మళ్లీ ఇప్పుడు నేనే పూర్తి చేయాల్సి వస్తోంది. కందకం రోడ్డు పొడవు 2.5 కిలో మీటర్లు, కల్వర్టులతో సహా దాదాపు పని పూర్తయింది. ఈశ్వర మంధిర్ దగ్గర ఏడు ఇళ్ళ తొలగింపులో సమస్య ఉంది, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామంటే వారు ఒప్పుకోవడం లేదు. దానికి బదులుగా ఇంటి స్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారని జగ్గారెడ్డి దృష్టికి అధికారులు, స్థానిక నాయకులు తెలియజేసారు. కందకం రోడ్ 2014 జనవరిలో ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయితే, ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేక పోయారని జగ్గారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా, మున్సిపల్ మంత్రి మహీధర రెడ్డి ఉన్నప్పుడు, స్పెషల్ జిఓతెచ్చి 20 కోట్లు మంజూరు చేయడం జరిగింది. 11 సంవత్సరాల లో 15 కోట్లు ఖర్చు చేశారు, ఇప్పటికీ పూర్తి చేయలేక పోయారు. 2014 లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కందకం రోడ్డు కోసం 20 కోట్లు తెస్తే ఇంకా 5 కోట్లు పనులు ఈ 11 ఏళ్లలో పూర్తి చేయలేక పోయారు. 2014 లో నేను తెచ్చిన 20 కోట్ల జిఓకు, 11 ఏళ్ల తర్వాత మళ్లీ నేనే ఇప్పుడు రివ్యూ చేయాల్సి వస్తుందంటే సదాశివ పేట ప్రజలు ఆలోచించాలన్నారు. ఇన్నేళ్లు ఏం చేశారని అప్పుడు బిఆర్ఎస్ లో ఉన్న మాజీ మున్సిపల్ చైర్మన్ లు సుభాష్, విశ్వనాథ్ లను జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దగ్గరకు వెళ్ళి ఎన్నో సార్లు అడిగామని, ఆ కుంపటి మనకెందుకు అని, వదిలేయమని చెప్పి పట్టించుకోలేదని మాజీ చైర్మెన్ లు జవాబిచ్చారు. మంత్రి హరీష్ రావు దృష్టికి సైతం కందకం రోడ్డు విషయం తీసుకెళ్లామని, నిర్వాసితుల సమస్య తీర్చమని అడిగామని మాజీ మున్సిపల్ చైర్మన్ లు సుభాష్, విశ్వనాథ్ లు జగ్గారెడ్డికి వివరించారు. నిర్వాసితుల కు డబుల్ బెడ్ రూంలు తప్పా వేరే ఏ పరిహారం ఇచ్చేదిలేదని హరీష్ రావు చెప్పాడని, కందకం రోడ్ సమస్యను ఇటు చింతా ప్రభాకర్, అటు హరీష్ రావు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. 2014 లో నేను ఎమ్మెల్యే ఉన్నప్పుడే కందకం పనులు ప్రారంభం అయ్యింది, కానీ ఇప్పటికీ పూర్తి చేయలేకపోయారు. సదాశివ పేట ప్రజలు నాకు రెస్ట్ ఇచ్చారు. సదాశివ పేట ప్రజలు స్థానికుడు కాబట్టి చింతా ప్రభాకర్ కు ఓటేశారు, ఆ విషయంలో నేనెప్పుడూ తప్పు పట్ట లేదన్నారు. సదాశివపేటకు నేను రావడం లేదని సదాశివపేట నాయకులు అడుగుతున్నారని నిర్మల చెప్పిందన్నారు. సదాశివ పేటలో దసరా వేడుకలు జరుపుదామని రెండు మూడు సార్లు ప్రయత్నించిన, ఇక్కడ పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదన్నారు. ఇప్పుడు మా ప్రభుత్వం ఉంది, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నా మాట వింటారు, నిధులు తెచ్చే అవకాశం ఉంది కాబట్టి నేను మళ్ళీ కందకం రోడ్ పై రివ్యూ చేస్తున్న అని అన్నారు. ఎనిమిది మంది నిర్వాసితులకు ఒక్కొక్కరికి 150 గజాల స్థలం, స్లాబ్ ఉన్నవారికి 15 లక్షలు, రేకులు ఉన్నవారికి 10 లక్షల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్ వెడల్పులో శివాలయంను ముట్టుకోవద్దు, ఈ విషయాన్ని నేను 2014లోనే చెప్పిన, శివాలయానికి ఇబ్బంది లేకుండా పనులు జరగాలన్నారు. జాతీయ రహదారి ఆనుకుని, బస్టాండ్ ఎదురుగా ఉన్న నాలుగు షాప్ లు తొలగించాలని, కోర్టు కేసు ఉందని జగ్గారెడ్డికి అధికారులు వివరించారు. వారికి కావాల్సిన పరిహారం ఎంత? వారు ఏం కోరుకుంటున్నారో తెల్సుకుని ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేసారు. జ్యోతి టాకీస్, దుర్గమ్మ గుడి, చిన్న గంజి రోడ్, కుమ్మరి ఖేరి, వెంకటపూర్ రోడ్, ఈశ్వర్ మందిర్, బంగారు మైసమ్మ, ఎనికేపల్లి రోడ్, నేషనల్ హైవే రోడ్ వద్ద జంక్షన్ లు ఏర్పాటు కు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. కోర్టు కేసులు ఉన్న ప్లేస్ లలో వదిలేసి మిగతా చోట పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పనులు అయ్యేలోపు కోర్టు కేసులు, పరిహారం సమస్యలను పరిష్కరిద్దామని అధికారులకు జగ్గారెడ్డి చెప్పారు. ఈ కందకం రోడ్డు మొత్తం పూర్తయితే సదాశివ పేట రూపు రేఖలు మారిపోతాయి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ తో ఒక నెక్లెస్ రోడ్ గా మారిపోతుంది.మనం చేసే పని ఏదైనా ఓట్ల తో సంబంధం పెట్టకూడదు, మనం బలహీనులం కాదని ఈ విషయం దృష్టి లో పెట్టుకోవాలని కార్యకర్తలకు జగ్గారెడ్డి సూచించారు. నాకు రెండు రైట్స్ ఉన్నాయి, ఒక మాజీ ఎమ్మెల్యే గా నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిధుల విషయంలో లేఖ రాసే అధికారం ఉంది. జిల్లా అధికారులకు కార్పొరేషన్ చైర్ పర్సన్ గా అధికారికంగా నిర్మల లేఖలు ఇస్తుంది. ఈ విషయం సదాశివ పేట ప్రజలు, మీడియా గమనించాలన్నారు. ఈ పదేళ్లలో సీఎం సదాశివపేట కు వచ్చాడా అని స్థానికులను జగ్గారెడ్డి ప్రశ్నించారు. స్థానికులు రాలేదు అని సమాధానం ఇచ్చారు. నా హయాంలో సదాశివ పేటకు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి నీ తీసుకు వచ్చా, అదీ జగ్గారెడ్డి కెపాసిటీ ని ప్రజలకు జగ్గారెడ్డి గుర్తు చేసారు. కందకం రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తా అని జగ్గారెడ్డి అన్నారు.

# ఎక్సైజ్ అధికారులపై తాండవాసులు దాడి

- సంగారెడ్డి జిల్లాలో టాస్క్ ఫోర్స్ పోలీసులపై తిరగబడిన తాండవాసులు
- గంజాయి సాగు సమాచారం తెలిసి తనిఖీలకు వెళ్లిన టాస్క్ ఫోర్సు పోలీసులు
- చల్లగిద్ద తండాలో పోలీసులపై దాడులు
- రూ.6 లక్షల గంజాయి మొక్కలను పట్టివేత
- ఇద్దరి రైతులను అదుపులో తీసుకున్న ఎక్స్చేంజ్ అధికారులు



**నారాయణఖేడ్: అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** అక్రమంగా దొంగ చాటున గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్న పొలాలపై దాడి చేసి మొక్కలను ధ్వంసం చేసిన టాస్పోర్ట్ పోలీసులు గంజాయి సాగుపై నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ప్రొహి బిసన్, ఎక్సైజ్ అధికారి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ , సంగారెడ్డి టీం నారాయణఖేడ్ మండలం చల్లగిద్ది తండాకు చెందిన వాడి త్య దశరథ్, వడిత్య మోహన్ ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఎండు గజ్జయిని విక్రయిస్తున్నారని సమాచారంతో వారి ఇంటి పై దాడి చేసి, వారి వద్ద నుంచి 4.2 కిలోల ఎండు గంజాయిని, 1.5 కిలోల గంజాయి విత్తనాలను టీవీఎస్ ఎక్సెల్ బైక్ ను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. నిందితులు ఇద్దరు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి సోదల సమయంలో గ్రామానికి చెందిన రమేష్ చౌహన్, బన్సీలాల్, రాణా ప్రతాప్ తదితరు అధికారులను వారి సిబ్బందిని దుష్పాసలాడుతూ, వారిపై భౌతికంగా దాడి చేసి గాయపరిచారు. ఈ సమాచారం తెలుసుకున్న నారాయణఖేడ్ సివిల్ పోలీస్ డిఎస్పి వెంకట్ రెడ్డి వారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సాగు చేసిన అక్రమంగా రవాణా చేసిన ఇంట్లో నిలువ చేసిన గంజాయి సాగుకు సహకరించిన వారు ఎంతటి వారైనా చెత్త రీత్యా కఠిన చర్యలు తీసుకొని నాన్వెలబుల్ కేసులు పెట్టి కటకటాలకు పంపిస్తామని నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. దాడి చేసిన వారిపై నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ అధికారులు ఫిర్యాదు చేశారు.టీం ఎక్స్చేంజ్ అధికారులు గంజాయి తోటలపై దాడులు చెయ్యగా గంజాయి సాగు చేసిన తండావాసులు ఎక్స్చేంజ్ అధికారులపై దాడి చేయడంతో శనివారం ఉద్రిక్తత నెలకొంది. సంగారెడ్డి డిస్టిక్ టాస్కోర్స్ టీం ఎక్స్చేంజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణఖేడ్ మండలం చల్లగిద్ది తాండ గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూమిలో ఇద్దరు రైతులు పంట పొలంలో గంజాయి సాగు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు శనివారం డిస్టిక్ టాస్పోర్ట్ టీం ఎక్స్చేంజ్ అధికారులు దాడి చేశారు. దాడి చేస్తుండగా తాండవాసులు ఎక్స్చేంజ్ అధికారుల పైన దాడులు చేసి వారి దగ్గర్నుంచి ఫోన్లు లాక్కొని తిరగబడి వారిపై దాడి చేశారు. అప్రమత్తమైన ఎక్స్చేంజ్ అధికారులు నారాయణఖేడ్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు వచ్చి స్పందించి గంజాయి సాగు చేస్తున్న ఇద్దరినీ సాగు చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. తండాలో ఒకేసారి దాడి చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నంబర్లు తెలుసుకోవాల్సి ఉందని, ఇద్దరినీ అదుపులోనికి తీసుకున్నామని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

- దయల్ 100కు సమాచారం
- తక్షణమే స్పందించిన సిబ్బంది
- కొన ఊపిరితో ఉన్న మహిళకు ప్రాణం పోసిన వరప్రసాద్
- ఆసుపత్రికి తరలించి వైద్యం
- మెదక్ జిల్లా లింగ్సాన్‌పల్లిలో ఘటన
- హోంగార్డు పనితీరుపై జిల్లా ఎస్పీ ప్రశంస

# మహిళ ప్రాణాలను కాపాడిన హోంగార్డు

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ



**హవేలీఘణపూర్, అక్టోబర్ 11 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లా హవేలీ ఘణపూర్ మండలం లింగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తన ఇంటిలో శనివారం ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఇది గమని ంచిన స్థానికులు డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో తక్షణమే కానిస్టేబుళ్లు వరప్రసాద్(లడ్డు), జయానంద్, రమేశ్ సంఘటనా స్థలానికి వేగంగా వెళ్ళారు. లోపలినుండి గడియపెట్టి ఉండడంతో గడ్డపారతో తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అప్పటికే ఉరి వేసుకున్న జ్యోతి అపస్మారక స్థితిలోకి వెళ్ళడంతో అందరు చనిపోయిందని భావించారు. వెంటనే వరప్రసాద్ చొరవ తీసుకొని సీపీఆర్ చేసి మహిళను ఆచేతన స్థితి నుండి బయటకు తీసుకువచ్చాడు. ఒక్కసారిగా చనిపోయిందనుకున్న జ్యోతి తిరిగి బతకడంతో ఆ కుటుంబంలో సంతోషం వెల్లువిరిసింది. వెంటనే జ్యోతిని మెదక్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో వరప్రసాద్ మహిళను మోసుకెళ్తూ తీసుకెళ్ళడం అక్కడి వారిని కదిలించింది. పోలీసుల్లో సైతం ఇలాంటి చిత్తశుద్ధి ఉన్న వ్యక్తులు ఉంటారని వరప్రసాద్ నిరూపించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు హవేలీ ఘణపూర్ ఎస్.ఐ ఆసుపత్రికి వెళ్ళి బాధితురాలికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసరమైన, వేగవంతమైన స్పందన వల్ల మహిళ ప్రాణాలను కాపాడినందుకు వరప్రసాద్(లడ్డు)ను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఇందుకు సహకరించిన కానిస్టేబుళ్లు జయానంద్, రమేష్ లను అభినందించారు. ఎవరైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.







### వీళ్లు మామూలు ముదుర్లు కాదు

# పని చేసే సంస్థకే కన్నం!

- ఐటీసీ గోదాంలో రూ. 33 లక్షల సిగరెట్ల దొంగతనం
- ఇద్దరి నిందితుల అరెస్టు, రిమాండ్
- పోలీసులను అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు








**మనోహరాబాద్, అక్టోబర్ 11. సిరి న్యూస్ :** జల్సాలకు అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చడానికి మార్గం లేక పనిచేస్తున్న సంస్థ లో భద్రత సిబ్బంది కళ్ళు గప్పి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను మనోహరాబాద్ పోలీసులు అరెస్టు చేసారు. వీరిని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఐటీసీ గోదాంలో రూ. 33 లక్షల సిగరెట్ల దొంగతనం జరిగిందని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్నందుకు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పోలీసులను అభినందించి రివార్డులను అందజేశారు. ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా మనోహరాబాద్ లో ఉన్న ఐటీసీ గోదాంలో గత కొంతకాలం నుండి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మైధరబోయిన శ్రీకాంత్, కోనాయిపల్లి పిటి గ్రామానికి చెందిన చిట్టి మహేష్‌లు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. శనివారం జీడిపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సిగరెట్ ప్యాకెట్లు లోడ్ తో ఉన్న వాహనానికి ఇలాంటి పత్రాలు లేకపోవడంతో నిందితులు సరైన వివరాలు చెప్పకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఈ విచారణలో అప్పటినుండి ఇప్పటివరకు ఈ సిగరెట్ ప్యాకెట్ల దొంగతనం చేస్తున్నట్లు ఇప్పటివరకు దాదాపు రూ. 33 లక్షల విలువైన సిగరెట్ బాక్స్ లను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు. సిగరెట్ ప్యాకెట్లతోపాటు వాహనాలను స్వాధీనం చేసుకుందామన్నారు. గతంలో తూప్రాన్ లో జరిగిన దొంగతనం కేసులో చిట్టి మహేష్ నిందితుడుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇదరు నిందితులు గత కొన్ని సంవత్సరాల నుండి ఐటీసీ గోదాంలో డ్రైవర్లుగా పని చేస్తూ వ్యసనాలకు అలవాటు పడి వాహనాల ఫైనాన్స్ బకాయలు, ఇంటి అప్పులు, తదితర కారణాలవల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఈ దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. దొంగిలించిన షేర్ ప్యాకెట్లను వీలు చూసుకుని రిటైల్ వ్యాపారస్తులకు అమ్ముకునేవారని తెలిపారు. ఐటీసీ గోదాంలో ఉన్న భద్రతా లోపాలను గమనించి 2024 డిసెంబర్ 8న అర్ధరాత్రి గోడదూకి గోదాం లోకి ప్రవేశించి రూ . 8 లక్షల విలువైన సిగరెట్లు దొంగతనం చేసినట్టు తెలిపారు. అదే తరహా లోనే ఇప్పటివరకు దొంగతనానికి పాల్పడుతున్నారని తెలిపారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో సీఐ రంగకృష్ణ తోపాటు ఎస్సై సుభాష్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ గోవర్ధన్ రావు, పోలీసులు రాధాకృష్ణ, బిక్షపతి, నరేందర్ గౌడ్, సురేష్ లు సమతవంతంగా పనిచేసే దొంగలను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి అందించినందుకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వారిని అభినందించి రివార్డులను అందజేశారు.





- జిల్లాలో ఏఐసీసీ నేతల పరిశీలకుల పర్యటన
- నియోజకవర్గాల్లో పర్యటించి అభిప్రాయ సేకరణ చేస్తున్న అబ్జర్వర్లు
- నివేదిక ఆధారంగానే డీసీసీ అధ్యక్షులు ఎంపిక

# ప్రక్షాళన దిశగా కాంగ్రెస్

## నూతన డీసీసీల ఎంపికపై అధిష్టానం కసరత్తు

**క్షేత్రస్థాయిలో బలోపేతంపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. పార్టీని విజయతీరాల వైపు నడిపించే సత్తా ఉన్న నేతలకే పగ్గాలు అప్పగించాలని అధిష్ఠానం యోచిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)కి అధ్యక్షుడిని నియమించే ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయి నుంచి పార్టీని ప్రక్షాళన చేసి పార్టీ కమిటీలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అదిష్టానం సన్నద్ధమైంది. డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయి ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలు సేకరించి నివేదిక ఇచ్చేందుకు ఏఐసిసి 22మందిని అబ్జర్వర్ లను నియమించింది. పరిశీలకులు జిల్లాలో పర్యటనలు చేస్తున్నారు. వారం రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లా స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకోనున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షుల ఎంపికకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి అదిష్టానానికి నివేదికను సమర్పించనున్నారు. దాని ఆధారంగా డీసీసీ అధ్యక్షులను అధిష్టానం నియమించనుంది.**

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

### సమన్వయం చేసుకునే నేతలకే పార్టీ పగ్గాలు

డీసీసీ కమిటీల ఎంపిక ఇక ఏఐసీసీ పరిశీలకుల సమక్షంలో చేపట్టే అవకాశం ఉంది. వీరంతా పార్టీ ముఖ్యనేతలతో చర్చించి, జిల్లా బాధ్యులుగా ఫలానా వ్యక్తి ఉండాలనే అభిప్రాయం మేరకు పగ్గాలు అప్ప గించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల సిఫారసులతో ఎన్నికైన డీసీసీ అధ్యక్షుల పనితీరుపై సమీక్ష నిర్వహించి, అధిష్టానం సూచించిన మేరకు పనిచేయని వారికి ఉద్వాసన పలకనున్నారు. ఏఐసీసీ అన్ని జిల్లా కమిటీలపై సమీక్ష నిర్వహించి, త్వరలోనే పార్టీ పరంగా కఠిన నిర్ణయాలు తీసుకోనుంది. రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడి తోపాటు డీసీసీ అధ్యక్షులను అసెంబ్లీ ఎన్నికల అనంతరం నియమించింది. డీసీసీ అధ్యక్షులను ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు పార్టీకి అను బంధ కమిటీలైన యువజన, రైతు, కార్మిక, విద్యార్థి, తదితర విభాగాలతో పాటు జిల్లా స్థాయి పూర్తి కార్యవర్గాన్ని ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న డిసిసి అధ్యక్షులపై మరోసారి సమీక్ష నిర్వహించి కొత్తగా జిల్లా కు సారథిని నియమించడంతో పాటు కార్యవర్గాలను, అనుబంద సంఘాలను వెంటనే ఏర్పాటు చేసేందుకు ఏఐసిసి ప్రత్యేకంగా దృష్టి కేంద్రికరించింది.

### డీసీసీ అధ్యక్షులకు విస్తృత అధికారాలు

స్థానికంగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ. పార్టీ శ్రేణులను సమన్వయం చేసే సీనియర్ నేతల కు డీసీసీ పగ్గాలు అప్పగించాలని అధిష్టానం యోచి స్తోంది. పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లా అధ్య కులకు విస్తృత అధికారాలు, బాధ్యతలు అప్పగించేం దుకు సన్నాహాలు చేస్తోంది. గతంలో పార్టీలో డీసీసీ అధ్యక్షులు కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత జిల్లా అధ్యక్షులు క్రమంగా ప్రాముఖ్యాన్ని కోల్పోయారు. వారికి పూర్వ వైభవం కల్పించాలని అగ్రనేతలు భావిస్తున్నారు. పీసీసీలు, డీసీసీలకు నిర్దిష్ట బాధ్యత లు నిర్దేశించాలని ఏఐసీసీ నిర్ణయించింది, పార్టీకి సంబంధించిన పలు అంశాల్లో డీసీసీ అధ్యక్షులు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అధికారం ఇవ్వాలని, జాతీయ స్థాయిలో తీసుకునే ప్రతీ నిర్ణయం జిల్లా అధ్యక్షుల సలహాలు, సంప్రదింపుల ద్వారా చేపట్టాల ని బావిస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండే జిల్లా నేతల కే జనం నాడి తెలుస్తుందని, క్షేత్రస్థాయిలో వారి నుంచి వచ్చే నివేదికతో జాతీయస్థాయిలో కార్యాచ రణ రూపొందించాలని ఏఐసీసీ భావిస్తోంది.

### ప్రస్తుతం అధ్యక్షుల పనితీరుపై సమీక్ష

దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డీసీసీల ప్రక్షాళనకు ఏఐసీసీ నిర్ణయించింది. ప్రస్తుతం పనిచేస్తున్న డీసీసీ అధ్యక్షుల పనితీరును అధిష్ఠానం సమీక్షించనుంది. మరోవైపు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నిల ముందు పార్టీలోని సీనియర్ నేతలు సూచించిన వ్యక్తులకు డీసీసీ పగ్గాలు అప్పగించారు. అయితే వారు జిల్లాల్లో ఆశించిన స్థాయిలో పనిచేయకపోగా, పార్టీలోని అందరినీకలుపుకుపోవడంలేదని పార్టీ కార్యకర్తలు, నేతలు బహి రంగంగా విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీ, ఎన్నికల్లో కష్టపడి గెలిపించినప్పటికీ, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే తమకు ప్రాధా న్యం ఇవ్వడంలేదని, పార్టీలోని సీనియర్లకు విలువ కూడా ఇవ్వడం లేదని వారు విమర్శిస్తున్నారు. నియోజకవర్గంలో జరిగే పార్టీతోపాటు ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం సమాచారం అందించడంలేదని, ఏకపక్షంగా పార్టీ పరంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని సీనియర్ నేతలతో సహా స్థానిక నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ అంశాలన్నీ అధిష్ఠానం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే ఏకపక్షంగా నిర్ణయాలతో పాటు పార్టీ కార్యక్రమాలు సీనియర్లకు విధిగా సమాచారం ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని వీలైనంత త్వరగా ప్రక్షాళన చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల పనితీరుపై సమీక్ష నిర్వహించి, ఎవరెవరు పార్టీలోని సీనియర్లు, ఇతర నేతలను కలుపుకుని పనిచేస్తున్నారు? పార్టీ పిలుపును కూడా అందుకుని కనీసం నిరసన కార్యక్రమాలు చేపట్టని డీసీసీ అధ్యక్షులెవ్వరనే వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. జిల్లాల్లో పార్టీ నేతలను సమన్వయం చేసుకోకుండా ఒంటెద్దు పోకడలు, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వారిని డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించి, అందరినీ సమ న్వయం పరుచుకునే నేతలకు పార్టీ పగ్గాలు అప్పగించేం దుకు ఏఐసీసీ సన్నాహాలు చేస్తోంది.






- సైన్స్ ప్రయోగాలతోనే అసలైన విద్య
- బిట్స్‌పిలానీ పూర్వ విద్యార్థుల కాగ్నోస్పేస్ తో విద్యా రంగంలో నూతన శకం

# బట్టీ చదువులకు స్వస్తి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్):** విజన్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వినోద్ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులు కాగ్నోస్పేస్ నూతన విద్యా విధానానికి సంబంధించిన ల్యాబ్ ను సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని విజన్ స్కూల్ లో ఘనంగా ప్రారంభించారు. పుస్తకాల్లోని పాఠాలను బట్టీ పట్టే విధానానికి కాలం చెల్లింది. విద్యార్థులు ప్రతి అంశాన్ని స్వయంగా ప్రయోగాలు చేస్తూ, అనుభవం ద్వారా నేర్చుకునే సరికొత్త పద్ధతికి బిట్స్‌పిలానీ పూర్వ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. కాగ్నోస్పేస్ పేరుతో వీరు రూపొందించిన వినూత్న విద్యావిధానం దేశవ్యాప్తంగా వందకు పైగా పాఠశాలల్లో విజయ వంతంగా అమలవుతూ సత్ఫలితాలనిస్తోంది. కాగ్నోస్పేస్ అనేది కేవలం చదువు చెప్పే విధానం కాదు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, ఆలోచనా శక్తినీ వెలికితీసే ఒక వేదిక. విద్యార్థులను చదువులో భాగస్వాములను చేస్తూ, వారిలో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇందులో సైన్స్, మ్యాథ్స్, రోబోటిక్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ, (ఎస్ టి ఇ ఎమ్), లైఫ్ స్కిల్స్ వంటి కీలక కఠినమైన సబ్జెక్టులను కూడా ఆటపాటలతో, ప్రయోగాల రూపంలో నేర్పిస్తారు. అత్యాధునిక కాగ్నోస్పేస్ ప్రత్యేకత స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో విద్యార్థులు బృందాలుగా కూర్చుని పనిచేసేందుకు వీలుగా, తమ ఆలోచనలను ధైర్యంగా పంచుకోవడానికి ఒక వేదిక, ఆగ్మెంటెడ్ రియాలిటీ/వర్చువల్ రియాలిటీ పరికరాలు, వస్తువులను స్వయంగా తయారుచేయ డానికి 3డి ప్రింటర్లు, 300కు పైగా ప్రయోగాల కిట్లు ఉంటాయి. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా,ఎన్‌సీఈఆర్‌టీ మార్గదర్శకాలకు అనుగుణంగా 1 నుంచి 9వ తరగతి వరకు 600కు పైగా కృత్యాలతో (యాక్టివిటీస్) సిలబస్‌ను రూపొందించారు. కంప్యూటర్ పాఠాలు, పుస్తకాలు, ప్రయోగ పరికరాలు అన్నింటినీ తో బోధన సాగిస్తారు. దీనివల్ల విద్యార్థులకు ప్రతి విషయంపై స్పష్టమైన, లోతైన అవగాహన కలుగుతుంది. ఈ విధానాన్ని విజన్ స్కూల్ లో ప్రారంభించినందుకు యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. తమ అనుభవాన్ని పంచుకుంటూ కాగ్నోస్పేస్ సెషన్లలో మా పిల్లలు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొం టున్నారని అన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తోటివారితో కలిసి పనిచేయడం, కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన కనిపిస్తోంది. ఈ మార్పు మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. కాగ్నోస్పేస్ కేవలం ల్యాబ్స్ ఏర్పాటు చేయడమే కాకుండా, పాఠశాలలకు నిరంతర సహకారం అందిస్తూ, విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈప్రారంభోత్సవం లో ఇష్టా గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కార్తీ, విజన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వినోద్, ఇష్టా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.రవికిరణ్ రెడ్డి, విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, అధ్యాపక బృందం తదితరతది తరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్లకు అభ్యంతరం ఎందుకు.?

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగిం చిందని, ఇది బీసీల హక్కులపై చేసిన దాడిగా భావిస్తు న్నామని నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరు, కానీ బీసీ రిజర్వేషన్లకు వస్తే ప్రతిసారి అడ్డంకులు సృష్టించడం ఆలోచనాత్మకంగా జరుగు తోందని విమర్శించారు. బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల చట్టం గవర్నర్ ఆమోదించి ఉంటే, ఈరోజు హైకోర్టులో స్టే వచ్చేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగపరమైన రక్షణ లభించాలంటే వాటిని తొందరగా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాధ్యతను తీసుకోకపోవడం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. బీజేపీ వైఖరిపై మండిపడుతూ బీరయ్య యాదవ్ వ్యాఖ్యానించారు. బీసీలకు మద్దతు ఇస్తామని చెప్పే బీజేపీ నేతలు వాస్తవానికి రాజకీయ లాభం కోసం మాటలు మార్చుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని చెబుతారు, మరోవైపు గవర్నర్‌పై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవు తున్నారు. నిజంగా బీసీ సమాజం కోసం బీజేపీ కట్టుబడి ఉంటే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ముందుకు వచ్చేది. కానీ బీసీల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చూపించడం, ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు మౌనం వహించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చిన ఎనభై సంవత్సరాలు గడిచినా బీసీలు ఇంకా వెనుకబడిన వర్గంగా మిగిలిపో వడానికి కారణం రాజకీయ పార్టీల అజ్ఞానం, సామాజిక అన్యాయం, మరియు రాజ్యాంగ వ్యవస్థలోని వర్గపక్షపాతమని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వే షన్లను పెంచిన ప్రతిసారీ కోర్టులను వేదికగా చేసుకొని కొన్ని వర్గాలు అడ్డుకుంటున్నాయని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడంలో వెనుకంజ వేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలు ఒకదానిపై మరొకటి నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులుగా మార్చేశాయని, ఇకపై బీసీలు మౌనం వహించరని హెచ్చరించారు. బీసీ హక్కులు చట్టబద్ధమైనవి, అవి ఎవరి కృపాపాత్రం కాదు అని ఆయన స్పష్టం చేశారు. బీసీల ఐక్యతే ఈ దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధించగ లదని, ఈ పోరాటం ఇక ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఆ దిశగా చర్యలు తీసుకో కపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. బీసీ సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు పొందే వరకు నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ పోరాటం కొనసాగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, బీసీ నాయకులు శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# ఆగని ఆపద్ధర్మ చైర్మన్‌గా వసూళ్ల పర్వం

## మునిసిపల్ కార్యాలయం అడ్డగా మార్చుకొని అమాయకులపై అక్రమంగా వసుళ్ళు

- అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే అక్రమం.. ఇస్తే సక్రమం
- మున్సిపల్ అధికారులతో కుమ్మకై ఇల్లు కూల్చివేత
- మాజీ చైర్మన్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న కమిషనర్
- అక్రమాలు ఆగకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేపడతాం
- మాజీ జడ్పీటీసీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్

**అమీన్ పూర్, అక్టోబర్ 11, (సిరిన్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగిసి సంవత్సరం కావస్తున్న మాజీ చైర్మన్ పదవిపై మోజుతో అమాయక ప్రజలను, మున్సిపల్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని ఆపద్ధర్మ మున్సిపల్ చైర్మన్ గ పాండురంగారెడ్డి వ్యవహరిస్తుండడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి పవన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కు వంత పాడుతూ తమ అధికారాలను కాలరాస్తూ అమీన్ పూర్ ప్రజలకు కాలకూటమిగ మారిందని మండిపడ్డారు, ఒక సామాన్య వ్యక్తి అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి అంబిక కాలనీ హెచ్ఎండీఏ వెంచర్ లో ఉండడానికి నిర్మించుకుంటున్న సొంత ఇంటి మెట్లను మున్సిపల్ అవుట్ సోర్సింగ్ సిబ్బందితో మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మునిసిపల్ సిబ్బందితో నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చేస్తున్న అరాచాకలపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఏ హోదాలో పాండురంగారెడ్డి కమిషనర్ కార్యాలయంలో కూర్చుని బిల్డర్లతో, సొంత ఇళ్లు నిర్మించుకుంటున్న వారితో సెటిల్ మెంట్లు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ జీతం తీసుకుంటున్న కమిషనర్ జ్యోతి రెడ్డి ప్రైవేటు వ్యక్తికి పనిచేయడం ఏమిటని, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ భవనాలు, కమర్షియల్ భవనాలు వెలుస్తున్నా మామూళ్ల మత్తులో తూగుతూ అమాయక ప్రజలపై పెత్తనం చలాయిస్తున్నారు. కమిషనర్ పై, అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై కలెక్టర్, ఎస్పీ లకు పాండురంగారెడ్డి అక్రమ కట్టడాల వివరాలను ఆధారాలతో అందించి క్రిమినల్ యాక్ట్ కింద కేసు నమోదు చేయించి బాధితులకు న్యాయం జరిగే వరకూ వారికి అండగా ఉండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతామని ఆయన హామీ ఇచ్చారు. లేని పక్షంలో మాజీ చైర్మన్ బాధితులు చాలా మంది ఉన్నారని, వారితో అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని హెచ్చరించాచారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాణిక్ యాదవ్, కాటా రాజు గౌడ్, మేరజ్ ఖాన్,ఓం ప్రకాష్, సదరు బాధితులు పాల్గొన్నారు,



# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలి

- గాంధీ విగ్రహానికి వినతి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్):** పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ఫీజులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి పట్టణం లో జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 237 పాఠశాలలో 25,000 మంది విద్యార్థులు ఈ పథకంలో భాగంగా చదుతున్నారు. ప్రభుత్వం 2002 సంవత్సరం ఉంది ఫీజులు విడుదల చేయక పోవడం వల్ల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను ఇంటికి పంపించారు దింతో విద్యార్థుల చదువు మధ్య లో ఆగిపోయే పరిస్థితి ఉంది అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలు 200 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్య రంగం పట్ల చిత్త శుద్ధి నిరూపించుకోవాలి లేకపోతే తల్లితండ్రులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బాలల పథ సంచాలన్



**అమీన్ పూర్, అక్టోబర్ 11, (సిరిన్యూస్)** అమీన్ పూర్ మండలం బీరంగూడ నగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించారు. బీరంగూడ నగర్ శాఖ ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట లో సుమారు 200 మందికి పైగా 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల చిన్నారులతో బాలల పథ సంచలన్ ను నిర్వహించారు. అంతకుముందు కాషాయం జెండాతో ధ్వజారోహణ చేసి పథ సంచలన్ ను ప్రారంభించారు. కిలో మీటర్ మేర పుర వీధుల గుండ కిడ్స్ రూట్ మార్చ్ చేశారు. తమ చిన్నారులను ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి సంఘ మూల్యాలను బలపరచడం మన బాధ్యత అని సంఘ్ సభ్యులు అన్నారు. బీరంగూడ నగర్ గర్వకారణంగా నిలిచేలా ఈ పథ సంచలనాన్ని 200 మంది చిన్నారులతో ఘనంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. స్వయం సేవకులు పాల్గొన్నారు.

# గ్రామానికి వైకుంఠ రథం బహుకరణ?

▪ మక్త వేదాంత కుమారి









**ఆందోల్ అక్టోబర్ 11 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండల్ నేరడిగుంట గ్రామంలో జీవితంలో ఏమి సంపాదించకపోయిన సరే రేపు మోయడానికి నలుగురిని సంపాదించుకో అని పెద్దలు పదే పదే చెడు దారుల్లో నడిచే వారిని హెచ్చరిస్తూ ఉండటం మనం చూస్తూ ఉంటాం. ఇప్పటి రోజుల్లో మనం చనిపోతే ఆ నలుగురు కూడా మోయలేని వింత పరిస్థితి ని ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితి భవిష్యత్ లో తను ఉంటున్న గ్రామానికి రాకూడదని గొప్పగా ఆలోచించి నేరడి గుంట గ్రామ ప్రజల కోసం సుమారుగా లక్ష డెబ్బై వేయుల రూపాయలు ఖర్చు చేసి వైకుంత రథాన్ని తయారు చేయించి గ్రామ ప్రజలకి మక్త వేదాంత కుమారి అందించారు.ఇప్పటి రోజుల్లో ఎక్కడో ఉంటూ తన గ్రామ ప్రజల కోసం ఆలోచిస్తూ గ్రామంలో తన భర్త అయిన కీర్తిశేషులు మక్తరాంరెడ్డి చేసిన రామ నవమి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ అప్పుడప్పుడు ఇలాంటి లక్షల తో కూడుకున్న పనులు చేస్తూ గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు చేస్తున్నందుకు వేదాంత కుమారి గ్రామ ప్రజల తరపున శిరస్సు వంచి నమస్కరిస్తూ ఇంకా వారి సేవా కార్యక్రమాలు కొనసాగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాం. చిన్న విషయం ఏమంటే ఒక పెన్నో, పేపర్ బహుకరించి గొప్పగా పది మందికి చెప్పుకునే రోజుల్లో కూడా ఒక ఫోటో కోసం రమ్మని బ్రతిమిలాడితే వద్దు అలా చేస్తే ఇచ్చిన పుణ్యం ఏముంటుంది అని గొప్ప సమాధానం ఇచ్చిన ఆ అమ్మకి పాదాభి వందనం. ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్న అందులో తనవంతు కృషి చేస్తూ గ్రామానికి చేదోడు వాదోడు గా ఉంటూ ఈ వైకుంఠ రథం బహుకరణ కి కృషి చేసిన మిద్దెల శ్రీదర్ రెడ్డి కి కూడా గ్రామ ప్రజల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# సామాన్యులకు సత్వర న్యాయం అందించాలి

- బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్
- పటాన్‌చెరులో వీజే లీగల్ అసోసియేట్స్ ఏర్పాటు
- నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్

**పటాన్ చెరు, అక్టోబర్ 11, (సిరి న్యూస్) :** సామాన్యుల కు సత్వర న్యాయం అందించే విధంగా వి జె న్యాయ సలహా కేంద్రం పని చేయాలని ఎం డీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి పృథ్వీరాజ్ అన్నారు.పటాన్ చెరు పరిధిలో అడ్వకేట్ విజయ్ భాస్కర్ స్థాపించిన వి జె లీగల్ అసోసియేట్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ అతిథిగా పాల్గొని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, న్యాయ సేవలను సామాన్య ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందించే లక్ష్యంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించిన అడ్వకేట్ విజయ్ భాస్కర్ కు అభినందనలు తెలిపారు. న్యాయ రంగంలో మరింత సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, బి ఎస్ పీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో రైలులో ప్రయాణించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**అమీన్ పూర్, అక్టోబర్ 11, (సిరిన్యూస్)** మెట్రో రైల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి ప్రయాణించారు. మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి నాంపల్లి మెట్రో స్టేషన్ వరకు ఎమ్మెల్సీ ప్రయాణించారు. అనంతరం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రతి రోజు ఎక్కువ సమయం వరకు మెట్రో రైలు నడపడంతో పాటు వచ్చే ప్రయాణికులకు మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ సూచించారు. ఈ మేరకు మెట్రోలో ప్రయాణం చేస్తూ ప్రయాణికులతో మాట్లాడి మెట్రో సేవలపై సౌకర్యాలను ఎమ్మెల్సీ అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారితో మెట్రోలో కాసేపు సరదాగ గడిపారు. పిల్లల మధ్యలో కూర్చొని వారితో ముచ్చటించారు. అనంతరం ప్రజల సూచనలు ఎప్పటికీ అప్పుడు తెలుసుకోవాలని మెట్రో అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రధాని మోదీ చొరవతో హైదరాబాద్ లో చాలా ప్రాంతాలకు మెట్రో సేవలు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు.

# యథా విధిగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్):** వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించుకునే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీన యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులు సంబంధిత అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావచ్చని కలెక్టర్ సూచించారు.

# హనుమాన్ ఆలయాలో చందన అలంకరణ



- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం
- భగవత్ కార్యాం లో భాగ స్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**మెదక్ రూరల్ అక్టోబర్ 11, (సిరి న్యూస్) :** కౌడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందన లంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు, తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి సరళ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు..



## మహబూబ్ సాగర్ చెరువులో
# గుర్తు తెలియని మృతదేహం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 11 (సిరి న్యూస్)** :సంగారెడ్డి పట్టణ శివారులో గల మహబూబ్ సాగర్ చెరువు నందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందాజ 25 నుండి 30 సంవత్సరాలు కలిగి ఉండి, చెరువు నీటిలో తేలి ఉండడంతో, సమాచారం అందుకున్న సంగారెడ్డి పట్టణ పోలీస్ సిబ్బంది వెళ్లి అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తిని చెరువు నీటిలో నుండి బయటకు తీసి చూడగా అంటే గుర్తు తెలియని మగ వ్యక్తి హిందూ వలె ఉన్నాడు. ఈ గుర్తుతెలియని మగ వ్యక్తి చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చు, కాలకృత్యాలకు వెళ్లి ప్రమాద వశాత్తు చెరువు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చు, ఇతర ఏదైనా కారణం చేత చనిపోయి ఉండవచ్చు అని, పార్టీ గుర్తు తెలియని మగ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన యెడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు 08455-276333 నెంబరుకు సమాచారం ఇవ్వవలసినదిగా సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపినారు.

# యువకుడు అదృశ్యం



**హత్నూర, అక్టోబర్ 11,(సిరి న్యూస్) :** మతిస్థిమితం సరిగ్గా లేని యువకుడు ఇంట్లో నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. విరాళ్లకు వెళితే సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం , సిరిపురం గ్రామం దేవునిగుట్ట తండా కు చెందిన మెగావత్ జైల్ సింగ్ తండ్రి ఇటియ్య నాయక్ 31 మద్యం ఎక్కువ సేవిస్తూ ఉండటం వల్ల మతిస్థిమితం మూడు నెలల నుండీ సరిగ్గా లేదు,06 అక్టోబర్ 2025 ఇంట్లో నుండి వెళ్లిన తిరిగి రాలేదు ఇతను ఎత్తు 5.5 ,ఛాయరంగు కొలముఖము కలదు. జీను ప్యాంటు,ఆకుపచ్చ రంగు చొక్కా ధరించి ఉన్నడని భార్య మొగవత్ సోనబాయి హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# గుండెపోటుతో ఒకరి మృతి

**మెదక్ అక్టోబర్11 (సిరిన్యూస్):** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అంగని దుర్గేష్ (54) గుండెపోటుతో మృతి చెందారు.మెదక్ పట్టణానికి చెందిన దుర్గేష్ గత కొంత కాలంగా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఉదయం వాకింగ్ వెళ్లి వచ్చిన తర్వాత ఇంట్లోనే గుండెపోటు తో కుప్పకులాడు.వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని రాత్రి మెదక్ తీసుకువచ్చారు. 2016లో కొత్త జిల్లాలు అవిర్భావించిన తర్వాత ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన మత్స్యసహకార శాఖ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా దుర్గేష్ గెలుపొందాడు.ఐదేళ్లపాటు 2021 వరకు పని చేసిన ఆయన మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఆ తర్వాత 2021లో పదవీ కాలం గడువు ముగిసింది.2023లో మత్స్యశాఖ సహకార సంఘాలను జిల్లాల వారీగా విభజించాగా దాంతో ఏర్పడిన తాత్కాలిక కమిటీలో దుర్గేష్ సభ్యునిగా కొనసాగుతున్నాడు. దుర్గేష్ మృతి పట్ల పలువురు ప్రజాప్రతి నిధులు,పట్టణ మత్స్యకారులు సంతాపం వ్యక్తం చేశారు.

# పోషణ మాసోత్సవ అవగాహనా సదస్సు



**టేక్మాల్ అక్టోబర్ 11: (సిరి న్యూస్) :**మాత, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రతియేటా పోషకాహారం పై అవగాహనా కల్పిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహిస్తుందన్నారు. పోషణ పక్వాడా లో భాగంగా శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట సెక్టార్ లోని ఎల్లంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అల్లాదుర్గం అధ్యర్యంలో అంగన్వాడి టీచర్లు సరితా, ప్రవళిక దేవి, పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పిల్లలు గర్భిణీలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య సంరక్షణ పై గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించమన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం, చిన్నపిల్లల అన్నప్రాసన ఆరోగ్య సంరక్షణ వాటి వాటిపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం అనసూయ, అంగన్వాడి టీచర్లు సరితా, ప్రవళిక దేవి, ఆయాలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు




**కౌడిపల్లి అక్టోబర్ 11 ( సిరి న్యూస్) :** మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రైలాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని వెంకట్రావుపేట్ గేటు వద్ద శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాములు ఉపాధ్యక్షులు పోచగౌడ్,,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోర్ర శీను నాయక్ ,మహేందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంజీవులు ,నాయి సత్యనారాయణ, అల్మాయిపేట శ్రీనివాస్, కుమార్ గౌడ్, కుమ్మరి సుధాకర్, ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై అత్యాచారం హత్యాయత్నం

- అపస్మారక స్థితిలో మహిళా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
- నిందితుల కోసం పోలీసుల అన్వేషణ

**కొల్చారం అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** కొల్చారం గిరిజన మహిళపై అత్యాచారం చేసి హత్య యత్నానికి పాల్పడిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ శివారు ఏడుపాయలకు వెళ్లే రోడ్డు మార్గం సమీపంలో ఓ ప్లాట్ వెనుక శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది డీఎస్పీ ప్రసన్నకుమార్ ఎస్సై మొయినుద్దీన్ పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు అక్కడ ఉన్న మహిళను పోలీసు వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు పోలీసుల కథనం ప్రకారం మెదక్ మండలం జానకంపల్లి పంచాయతీ పరిధి సంగాయిగూడ తండాకు చెందిన ఓ గిరిజన మహిళ శుక్రవారం ఉదయం ఇంట్లో నుంచి మెదక్ అడ్డా కూలికి వెళ్ళింది అక్కడ గుర్తు తెలియని దుండగులు ఆమెను ఏడుపాయల వైపు తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్యయత్నానికి పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు మహిళా పై దుస్తులు లేకుండా దుండగులు రెండు చేతులను కట్టేసి ఆమెపై దాడికి పాల్పడ్డారని తెలిపారు మహిళ అపస్మారుగా స్థితిలో ఉంది పోలీసులు పలు రకాలుగా దుండగులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు భర్త మహిళా బంధువులు ఆసుపత్రికి వచ్చారు వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు





# అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

**మెదక్ రూరల్ అక్టోబర్ 11, (సిరి న్యూస్) :** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ఎంఐఎం అనుభంద సంస్థ మజీలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ చేసిన వాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్గాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలోఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈనెల ఐదో తేదీన ఏడుపా యలలో ఇరు వ్యాపార కుటుంబాల మధ్యలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఒక వ్యక్తి మరణించారని మరణించిన మహబూబ్ కుటుంబాన్ని పరామర్శించ డానికి వచ్చిన ఎంఐఎం అనుబంధ సంస్థ మజీలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసారని దుయ్యాబట్టారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేను పొగుడుతూ బిజెపి ఎంపీపై విషం కక్కుతూ ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన తర్వాతనే మతకల్లోలాలు మెదక్లో హెచ్చు మీరాయని అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నా మ్మన్నారు.బిజెపి మండల శాఖ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మతసామరస్యంతో ఉన్న పల్లెలపైన ముస్లిం ఆర్గనైజేషన్ తమ విషపు పడగా విప్పడం జరిగిందని బాధిత కుటుంబాన్ని పరామ ర్శించడం తప్పులేదనీ ఆముసుగులో బిజెపి నాయకులపై ఈ రకమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా మతకల్లోలాలను పల్లెటూర్లలో కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని వారు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని,తక్షణమే ఈ వ్యాఖ్యలపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. హిందూ ధర్మం సనాతన ధర్మం ఇలవేల్పు వనదుర్గా మాత సన్నిధిలో ఇకమీదట ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు గాని సంస్థలు గాని ఎట్టి పరిస్థితుల్లో వ్యాపార సంబంధిత కార్యక లాపాలు జరగకుండా నిషేధించాలని ఎండోమెంట్ శాఖకు బిజెపి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెమోరాండం జేయడం జరిగిందన్నారు.అతి త్వరలో ఈవిషయంపై స్పందించి అన్యమతస్తులను ఏడుపాయల నుండి పంపించకపోతే హిందూ సంఘాలు,బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని బిజెపి నాయకులు చ్చరించారు. అనంతరం జరిగే పరిణామాలకు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనా రాయణ, ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, మెదక్ జిల్లా నాయకులు పాపన్నపేట మండల కమిటీ నాయకులు కొల్చారం మండల కమిటీ నాయకులు పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# దారి దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు




**నర్సాపూర్, అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** కారులో వెళుతున్న ముగ్గురు వ్యక్తులు నర్సాపూర్ పట్టణంలో అక్టోబర్ 7 తేదీన దారి దోపిడి చేశారు ఇద్దరు గొర్ల కాపరు లను, స్కూటీపై వెళ్తున్న ఒక వ్యక్తిని బెది రించి నగదును సెల్ ఫోన్ లాక్కున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నీల గిరి దశరథ్ (21) పెయింటింగ్ పని గ్రామం నార్సింగ్ బుర్నోటి ఆగమయ్య (21 ఎలక్ట్రిషియన్ గ్రామం లింగంపల్లి దన్నా రం కృష్ణ 20 ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి,గ్రామం కోరంపల్లి ముగ్గురు అక్టోబర్ 7 మంగళ వారం ఉదయం 07:00 గంటలకు సుమి త్ అనే వ్యక్తి వద్ద నుంచి స్విఫ్ట్ కారు ని కిరా యికి తీసుకొని, దశరథ్ యొక్క సొంత గ్రామం అయిన పాపన్నపేట మండలం నార్సింగికి వాళ్ళ నాన్నను చూడటానికి వెళ్లారు నార్సింగ్ నుండి అదే రోజు రాత్రి 12 గంటలకు హైదరాబాద్ కి బయలు దేరారు మార్గ మధ్యలో నర్సాపూర్ దగ్గర లో క్లాసిక్ గార్డెన్ వద్దకు రాగానే ఒంటరిగా స్కూటీ పై వెళ్తున్న మేకల కొండయ్య అనే వ్యక్తి ఆపి అతని చంపుతామని బెదిరించి తన దగర 350 రూపాయల ఉన్న పర్సు వివో ఫోన్ దొంగిలించారు. అంతరం నర్సా పూర్ చౌరస్తా మెదక్ జాతీయ రహదారిపై ఉన్న గొర్రెల కాపరులు రేణివట్ల నరసింహ, బజారు రామప్ప ఇద్దరికి లిఫ్ట్ ఇస్తామని కారులోకి ఎక్కించుకొని వెంకటరావుపేట దాటి కొంత దూరం వెళ్ళాక వాళ్లను చంపుతామని బెదిరించి 2500 నగదు, వారి ఫోన్ పే నుండి 5500 రూపాయలను ట్రాన్స్ఫర్ చేసుకుని, చరవాణి లాక్కున్నారని బాధితులు పిర్యాదు చేయగా ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు ఈ కేసులోని నేరస్తులను సాంకేతిక ఆధారాలను ఉపయోగించి జగదీర్గుట్ట లోని ఆల్విన్ కాలని లో అదుపులోకి తీసుకొని తదుపరి అరెస్ట్ చేశారు.. ఈ కేసును దర్యాప్తులో తూప్రాన్ డివిజన్ డి.ఎస్.పి జె.నరేందర్ గౌడ్ పర్యవే క్షణలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్ ఆయన సిబ్బంది శ్రీకాంత్ ఉపేందర్ నాగయ్య సమ ర్థవంతంగా పనిచేసి దొంగలను అరెస్టు చేయడం, సొత్తును స్వాధీనం చేయడంలో విశేష కృషి చేశారు అని తెలిపారు..

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



**శివంపేట్ అక్టోబర్ 11 ( సిరి న్యూస్) :** ఇటీవలి భారీ వర్షాల కారణంగా సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది.ఈ సమస్యను పరిష్కరించేందుకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి నీ కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ఆవుల రాజిరెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఇంజనీర్-ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.తదనంతరం సంబంధిత శాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. తద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడు తుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**చేగుంట అక్టోబర్ 11, సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకు, అందుతున్న వైద్య, సేవలపై, దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా , అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరాతీశారు. పల్లె దవాఖాన లో పరిశుభ్రంగా ఉంచుకోవడం , వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- వసతిగృహాల్లో మెనూ, భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్న కలెక్టర్



**చిన్న శంకరంపేట అక్టోబర్ 11 (సిరి న్యూస్) :** చిన్న శంకరంపేట ఆర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. రోజు వారి రోగుల గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అనంతరం సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సౌకర్యాలపై , విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన పనితీరు కనపడుతున్నాయని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల వసతి సౌకర్యాలతో పాటు గుణాత్మక విద్య బోధన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రేషన్ బియ్యం దందాకు చెక్ పడేనా?

- వాటి ఉపయోగాలను ప్రజలకు తెలపటంలో అధికారులు విఫలం



**వెల్దుర్తి అక్టోబర్ 11, ( సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం లో రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు బియ్యం సంచులు ఆరు నోట్ల కట్టల్లాగా కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో, వెల్దుర్తి పట్టణ కేంద్రంలో కొంతమంది రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని, దళారులు అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు కొన్ని రైసుమిల్లార్లకు, యదేచ్ఛగా చేరా వేస్తున్నారు. కొంతమంది రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని సైక్లింగ్ చేస్తున్నారని, బాహాటంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అమాయక ప్రజల నుండి కిలోకు రూపాయలు 10 నుండి 15 వరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు రూపాయలు 25 నుంచి 35 వరకు విక్రయాలు చేస్తూ దళారుల దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి పట్టు పడితే మామూలు కేసులు లేదా కాసుల వర్షం కురిపిస్తున్నారు. మండలంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకుంటున్నారు కానీ,అవి ఎక్కడినుండి తెస్తున్నారని మాత్రం అధికారులు లోతుగా తెలుసుకుంటలేదని ఆరోపణలు ఉన్నాయి. పట్టపగలే దళారులు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న అధికారులు చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటున్నారు తప్ప ఏలాంటి చర్యలకు పూనుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. రేషన్ బియ్యం తరలిస్తున్న సమయంలో పట్టుబడితే మామూలు కేసులు మాత్రమే పెడుతున్నారని , ఒకవేళ అధికారులు బియ్యాన్ని కొంటున్న దళారులను రేషన్ డీలర్లపై కఠినమైన చర్యలు తీసుకుంటే, ఇకముందు అమ్మడానికి కొనడానికి భయభ్రాంతులకు గురవుతారని ప్రజల నమ్మకం. తెల్ల రేషన్ కార్డు ద్వారా సంక్షేమ పథకాలు, కులము, ఆదాయము,ఆసరా పింఛన్లు, పిల్లల ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, వంటి ప్రయోజనాలు పొందడానికి మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. కానీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సరఫరా అవుతున్న బియ్యాన్ని మాత్రం తినడం లేదు, రేషన్ బియ్యం క్వింటల్లా కొద్ది అధికారులకు పట్టుబడిన రవాణా చేసే దళారులు మాత్రం రేషన్ దందాను ఆపడం లేదంటూ విమర్శలు ఉన్నాయి. రేషన్ బియ్యం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన అధికారులు ప్రజల్లోకి చేరవేయటం శూన్యంగా ఉందని విమర్శలు ఉన్నాయి. నిరుపేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం లో పలు పౌష్టికా పోషకాలు కలిగి నిరుపేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం లో పలు పౌష్టికా పోషకాలు కలిగి ఉంటాయి. చాలావరకు విటమిన్ సమస్యలకు పూర్తిగా ప్రాలదోలే దిశగా కేర్నల్స్ ను కలుపుతారు. ఈ విషయంపై అధికారులు ప్రజలకు అవగాహన విషయంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. ఇన్ని పౌష్టికాలు కలిగిన బియ్యాన్ని దళారులకు అమ్మేసి రోగాలు వస్తే ఆస్పత్రుల్లో రూపాయలు వేలు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో రేషన్ బియ్యం కొని నిరుపేదలకు వాటి ఉపయోగాలు తెలియజేస్తే ఈ బియ్యాన్ని దళారులకు అమ్మడం మానేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.





# వైభవంగా హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవం





**రాయికోడ్, అక్టోబర్11(సిరిన్యూస్) :** మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవంను పురస్కరించుకుని శనివారం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు మాన్య సూక్తముచే ఆంజనేయస్వామికి అభిషేకం, పూజాకార్యక్రమాలు చేసిన తదుపరి స్వస్తి వచనము, నవగ్రహ మండలం,దేవత ఆహ్వానము, సర్వతోభద్రమండలం,ముఖ్య దేవత స్థాపణము, మహా గణపతి, రుద్ర మన్యు హోమం నిర్వహించి హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఈ పూజాకార్యక్రమాలలో



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు

**సిద్దిపేట, అక్టోబర్ 11 (సిరి న్యూస్)** సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో న్యాయమూర్తిపై జరిగిన కిరాతక దాడి రాజ్యాంగాన్ని అవమానించడమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో తీవ్రంగా ఖండించారు. శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, న్యాయమూర్తులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతోందని, ఇటువంటి దుశ్చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం

- వృధాగా పోతున్న నీరు



**చిలిపిచెడు మండలం అక్టోబర్ 11, (సిరి న్యూస్) :** చిలిపి చెడు మండల కేంద్రంలో పెద్ద చెరువుకు మూడు తూమ్ములు ఉండగా రెండు నెలల పాటు వర్షం కురవడం వల్ల చెరువు నిండి నీరు వృధాగా పోతున్నప్పటికీ చెరువు చైర్మన్ నిర్లక్ష్యం వల్ల మరమ్మత్తులు చేపట్టడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిలిపి చెడు పెద్ద చెరువుకు మరమ్మత్తులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు మండిపడుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి మైనింగ్ డిపార్ట్మెంట్ వారు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వృధాగా పారుతున్న నీరు వాగుపాలు అవుతున్నాయి.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్



**శివంపేట అక్టోబర్ 11 ( సిరి న్యూస్)** : శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బాలికలకు అందరికీ పేరుపేరునా అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టే ప్రతి ఆడబిడ్డ సగర్వంగా వివక్షకు అసమానతలకు తావు లేని ప్రేమ ఆప్యాయతలతో కూడిన స్వేచ్ఛాయుత సమాజంలోకి అడుగుపెట్టి ఆకాశాన్ని అందుకునేలా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## చిలిపి చెడ్ గంగారం గేటు వద్ద తనిఖీలు

**చిలిపిచెడ్ అక్టోబర్, 11 (సిరి న్యూస్)** చిలిపిచేడ్ మండలంలో నర్సాపూర్ టు జోగిపేట్ ప్రధాన రహదా దారి గంగారం గేటు వద్ద ఎలక్షన్ టైం కాబట్టి వాహనాలు పోలీస్ సిబ్బంది తనిఖీ చేయడం జరిగింది. వాహనాలు ఆపి తనిఖీ చేయడంలో ఏఎస్ఐ రాములు పాల్గొన్నారు.

